GITAM
(DEEMED TO BE UNIVERSITY)
(Estd. u/s 3 of the UGC Act, 1956)
VISAKHAPATNAM ✻ HYDERABAD ✻ BENGALURU
NAAC accredited with A+ Grade

**గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం**
**విశాఖపట్నం**

---

# గీతం లో సాంస్కృతిక రాయబారులుగా సింగపూర్ విద్యార్థులు

అంతర్జాతీయ సంబంధాల మెరుగుకు విద్యార్థుఉ సాంస్క ృతిక రాయబారులుగా వ్యవహరించాలన్న ఉద్ధేశ్యంతో సింగపూర్ ఎన్‌జీ ఆన్ పాలిటెక్నిక్ విద్యాలయం విద్యార్థులు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థులతో గడపడానికి సోమవారం తేది: 05-03-2018 న విశాఖ చేరుకున్నారు. సింగపూర్ విద్యార్థులకు ఆహ్వానం పలుకుతూ మంగళవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో వివిధ కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గీతం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు, ప్రొ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.పోతరాజు, గీతం ఫిన్‌టెక్ అకాడమి కో-ఆర్డినేటర్ లెబన్ జాన్సన్ సింగపూర్ విద్యార్థులతో సమావేశం అయ్యారు. సింగపూర్ ఎన్‌జీ ఆన్ పాలిటెక్నిక్ కళాశాల ఫ్యాకల్టీ సభ్యులు లిండా, ఆనంద్ మాట్లాడుతూ ఈ తరహా కార్యక్రమాల ద్వారా ఒకరి సంస్కృతి మరొకరికి తెలుసుకునే అవకాశం కలుగుతుందన్నారు. విశాఖలో పర్యాటక ప్రాంతాలను సందర్శించడంతో పాటు భారతదేశ చరిత్ర, రాజకీయ అంశాలు, సాంకేతిక ప్రగతిని తెలుసుకోవడానకి తమ విద్యార్థులు ఆసక్తి కనబరుస్తున్నారని తెలిపారు.

కార్యక్రమంలో గీతం అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల విభాగం డైరక్టర్ డాక్టర్ కె.పి.కిషన్, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.షీలా తదితరులు పాల్గొన్నారు.

**తేది: 6-3-2018,**          **ఎన్.వి.నరసింహం**

**విశాఖపట్నం.**          **పత్రికా సంబంధాల అధికారి**